




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 36 | మంగళవారం 4-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## బిజెపి అక్రమాలను అడ్డుకునే చర్యలు

### స్పై కెమెరాలు పంచామన్న కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ బుధవారం జరగనుండగా, బిజెపి, ఆ పార్టీ 'గూండాల' 'తప్పుడు పనులు, ఎన్నికల అక్రమాల'ను నమోదు చేయడానికి మురికివాడల్లో ప్రజలకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలను తమ పార్టీ పంచిందని ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం వెల్లడించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కేజ్రీవాల్ ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ, ఆప్ చరిత్రాత్మక విజయం సాధించబోతున్నదని, బిజెపి తన ఆవిర్భావం తరువాత అత్యంత దారుణ పరాజయం ఎదుర్కొనబోతున్నదని, అందుకే అది 'అక్రమ ఎత్తుగడలకు' పూనుకుంటున్నదని పేర్కొన్నారు. బిజెపి గూండాల దుష్కృత్యాలను ఫోటోలు తీయడానికి గాను మేము మురికివాడల వాసులకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలు పంచాం. మేము పలు శీఘ్ర స్పందన బృందాలు (క్యుఆర్‌టిలు) కూడా ఏర్పాటు చేశాం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, ఆ దుండగులు అరెస్టయ్యేలా చూడడానికి వారు పావు గంటలోగా అటువంటి ప్రదేశాలకు చేరుకుంటారు' అని ఆప్ చీఫ్ తెలిపారు. 'ఎన్నికల్లో విజయం కోసం బిజెపి తమ గూండాలను, ఢిల్లీ పోలీసులను విస్తృతంగా ఉపయోగించుకుంటుంది. వారు వోటర్లను, ముఖ్యంగా మురికివాడల్లోని వారిని బెదరించే యత్నం చేస్తారు' అని ఆయన ఆరోపించారు. బిజెపి కార్యకర్తలు మురికివాడల వాసులకు రూ. 3000 నుంచి రూ. 5000 వరకు ఇవ్వజూపి, ఎన్నికల రోజు వారిని వోటు చేయనివ్వకుండా నివారించేందుకు నల్ల ఇంకుతో వారి వేళ్లపై ముద్ర వేయజూస్తారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు. 'వారి డబ్బు తీసుకోండి, కానీ మీ వేలిపై ఇంకు ముద్ర వేయనివ్వకండి' అని ఆయన వోటర్లకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం (5న) పోలింగ్ జరగనున్నది. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:**



బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

### ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
### ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
### అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

## డిప్యూటీ సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:**
డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

## బిజెపి అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

### ఎవరికి అప్పగించాలన్న దానిపై కుదరని ఏకాభిప్రాయం

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ఎతెలంగాణ కమల దళపతి నియామకం ఈ నెల 15 నాటికి పూర్తవుతుందని భాజపా వర్గాలు చెబుతున్నాయి. కిషన్ రెడ్డి స్థానంలో ఎవరికి పగ్గాలు అప్పగించాలన్న మీమాంసలో అధిష్టానం ఉంది. ఇప్పటికే అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రామచందర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. పాత, కొత్త అనే విభేదాలు తలెత్తడంతో అధిష్ఠానం మధ్యేమార్గాన్ని అన్వేషిస్తున్నట్లు సమాచారం. దీంతో అధ్యక్ష పదవి కోసం తెరపైకి కొత్తపేర్లు వచ్చాయి. అనూహ్యంగా మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరికి అధ్యక్ష పదవి దక్కితే బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర శాసనసభాపక్షనేతగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనసాగుతున్నారు. అధ్యక్ష పదవి రెడ్డి లేదా వెలమకు దక్కితే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కాబట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తెరపైకి తెచ్చింది. బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని భావిస్తోంది. ఈటల లేదా ధర్మపురి అర్వింద్‌లో ఒక్కరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది.

## నబూతో నభవిష్యత్ అన్నట్లుగా "విజయవంతమైన ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం



**300 కుటుంబాలు, 1500 వందల మంది ఆ బాల గోపాలం, విభిన్న కాళారూపాల కళాకారులు**

**అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కృతి ఆచారాల పరిరక్షణ, భవిష్యత్ తరాలకు అందజేయడమే ఆధార్ సొసైటీ ఆదివాసీ బుద్ధి జీవుల లక్ష్యంగా వ్యక్తం అయిన నిర్వాహకులు అభిప్రాయాలు**

**అలరించిన ఆదివాసీ కవి గాయిని మద్దెల సమ్మక్క, చిరుమళ్ళ సమ్మక్క తల్లి పాటలు**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను మైమరిపించిన కొంద్రు సుధారాని కోరియోగ్రాఫి- చిన్నారుల రేలానృత్యం**

3 లో..

ఖమ్మం జిల్లా కేంద్రం వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో జరిగిన ఆదివాసీల సమ్మేళనం నబూతో నభవిష్యత్ అన్నట్లుగా కోన సాగింది. ఆదివాసీ విద్యా ఉద్యోగులు,మహిళా అధికారులు,విరామ అతన్నత స్థాయి ఉద్యోగులు పోలీస్ అధికారులు రిటైర్డ్ కలెక్టర్ లు సుమారు 300మంది కుటుంబాల 15మంది ఆబాలగోపాలం, విభిన్న ఆదివాసీ సంప్రదాయ కళా రూపాలే కాకుండా కూచిపూడి భారత నాట్య కళల్లో మేము సహితం అంటూ..కళాకారిణీలు ఎవరికి వారే సాటిగా వేదికపై ప్రదర్శించారు అది వాసి సంస్కృతి, మట్టి చెట్టు పుట్ట అడవి వాగులు వంకలు జీవన పరిమళాలు తనువు అణువున పులుమకొని ఆదివాసీ సమాజాన్ని ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2 మాఘమాసం వసంత పంచమి రోజున వెదురు వణంలో కోయత్తుర్ ఆచారాల కనుగుణంగా సమ్మక్క తల్లి సారలమ్మ తల్లికి బిల్వపత్రం చెట్టుకు పార్వతీ పరమేశ్వరులకు పసుపు కుంకుమమల తో ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడంతో మొదలైన ఈ సమ్మేళనం.. సభాస్థలి దగ్గర ఆదివాసి తెగల పోరాట వీరుల ఫోటోలకు రాజ్యాంగ నిర్మాత మరియు ఆదివాసి అస్తిత్వ పోరాట వీరులకు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు

## ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

### ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసిఓడియాలపై విమర్శలు

### డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాఁ, ఛోటే మియాఁ' అని పేర్కొన్నారు. వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త



విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు అబద్ధాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియాఁ, ఛోటే మియాఁ తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజ్రీవాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజ్రీవాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపడం సరికాదు

## టీపీసీసీ సభ్యులు జెబి శౌరి



**కొత్తగూడెం ఫిబ్రవరి 03 (తొలిసమయం ప్రతినిధి)**

కొత్తగూడెం ఫిబ్రవరి 03 (తొలిసమయం ప్రతినిధి) ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో వివక్ష చూపిన విధానాన్ని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు, కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ జేబీ శౌరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం విచారకరమని, 8 మంది బీజేపీ ఎంపీలు కలిసి తెచ్చిన నిధులు గుండు సున్న అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి దేశానికి పన్నుల రూపంలో చెల్లించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉన్నప్పటికీ, కేవలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందనే ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం పట్ల చిన్నచూపు, కక్ష సాధింపు ఉండడం సహజమైనప్పటికి గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలుగా గెలిచి, ఇద్దరు కేంద్ర మంత్రులుగా ప్రధాన శాఖలలో ఉండి కూడ తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోవడం సరికాదన్నారు. వారు కళ్ళు లేని కబోదులా లేక కళ్ళు ఉండి చూడలేని గుడ్డి వారా అనేది అర్థం కాని పరిస్థితి తెలంగాణ ప్రజల్లో ఉందన్నారు. తెలంగాణ నుండి గెలిచిన 8 మంది ఎంపీలకు కచ్చితంగా తెలంగాణ ప్రజలు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్.యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరు రామదాసు, లక్ష్మణ్, వినయ్, రెడ్డి ఏలియా, గాండ్ల సురేష్, వంశి, దామోదర్, నరసింహారావు, నరేంద్ర, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జినుగు అరుణ్, కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉర్సు శివ, యువజన నాయకులు నయీమ్, ఎన్ఎస్.యుఐ నాయకులు ఆదర్శ్, శివ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహా సభ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి3:**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కురుమ యాదవుల, గొర్రెల పెంపకం దార్ల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిక జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, జిల్లా యాదవ ఉద్యోగుల అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు నగదు బదిలీ చేయాలని అన్నారు యాదవులకు చట్టసభలలో జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలనిఅన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో యాదవులకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఆ ప్రకటించాలని, ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, గత ప్రభుత్వం ఎస్ ఆర్ డి పి పథకాన్ని రెండో విడత ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిందని, ఆగిపోయిన వారికి స్కీమును కొనసాగించాలని, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, తదితర సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య కనక బండి విజయలక్ష్మి బమ్మిడి శ్రీనివాస్, నన్నే బోయిన పద్మ,, తుప్పాత్ రవికుమార్ కురుమ, ముత్తయ్య కురుమ, గజ్జి సూరిబాబు యాదవ్ అంగడాల నరసింహారావు, మంద నాగేశ్వరరావు జాల నరసింహారావు పొదిలి సతీష్ బండారు ప్రభాకర్, వాకదాని కోటేశ్వరరావు బొల్లి కొమరయ్య జోనబోయిన పాపయ్య, పొదిలి భూపతి తోడేటి లింగరాజు మారుతి ఎట్టయ్య, కాసు మల్లేష్ మేడిదల మల్లేష్ రాగం బాబురావు, సత్తి వెంకన్న మెండే వెంకటేష్, రాధాకృష్ణ యాదవ్ మరియు తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో అన్యాయంపై కాంగ్రెస్ నిరసన



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి 3.**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిందని ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వం రావు మండిపడ్డారు. సోమవారం జీకే కాలనీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపుగా రూ 26 వేలకోట్ల రూపాయలు పన్నులుగా చెల్లిస్తున్న కేంద్ర ప్రభుత్వం కపట ప్రేమ విమర్శించారు. గత పది ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మోడీతో చట్టపట్టాలి వేసుకొని తిరిగినా తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపింది అని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది మంత్రులు ఉన్నా తెలంగాణకు నిధులు తీసుకు రాలేదని, దీనికి బిజెపి మంత్రులు సిగ్గుపడాలని, తెలంగాణకు బిజెపి గుండు సున్న ఇచ్చిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, ఢిల్లీని ముట్టడించిన రైతులను ట్రాక్టర్లతో తొక్కించారని, కార్మికుల హక్కులు కాలరాసి నాలుగు నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేసారని విమర్శించారు. బిజెపి ఎంపీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు పార్లమెంట్లో నిరసన చేపట్టి నిధులు తీసుకురావాలని లేకుంటే రాజీనామా చేసి గెలవాలని సవాల్ విసిరారు. నిర్మల సీతారామన్ ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి తెలంగాణపై వివక్ష చూపుతోందని, తెలంగాణకు అన్యాయం చేస్తుందని, మా నిధులు మా హక్కుల కోసం పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐఎన్టియుసి నాయకులు, మడుగు సాంబమూర్తి,సూర్యం, మండల రాము, పింగళి నరేష్,పులిసైదులు, జాఫర్, మున్సిపల్ మాజి చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ పంపిణీ



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 3**

రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధులు పసునూరి యకూబ్ రెడ్డి, చెడుపాక యాకయ్య, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, విరస్వామి, అంజయ్య, ప్రభాకర్, కృష్ణ మూర్తి, రవి, బందు యాకయ్య, మహేందర్, రామ్ నర్సయ్య, యాకయ్య, మల్లయ్య,పాల్గొన్నారు.

## కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

**అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి మాతృవియోగం

**పరామర్శించిన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి**



**తొలి సమయం వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 3:**

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ గారి అమ్మ వెంకటమ్మ లి ఈరోజు అనారోగ్యంతో శివైక్యం చెందిన విషయం తెలిసి జఫర్గఢ్ మండలం ఉప్పుగల్ గ్రామంలోని వారి నివాసంలో వారి పార్థివ దేహం పూలమాలలు వేసి నివాళులర్పించి అరూరి రమేష్ , వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీమతి రావు పద్మ రెడ్డితో పాటు జిల్లా మరియు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సామాజిక దృక్పథం ఉన్న పత్రిక తొలి సమయం

**ఆదివాసీ విద్యా ఉద్యోగ విరామం**

**అత్యున్నత స్థాయి అధికారులు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3 :**

తొలి సమయం దినపత్రిక సామాజిక దృక్పథంతో పనిచేస్తుందని, నిజాలను తెలియజేయడం కోసం నిర్భయంగా ముందుకు వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో వెలుగు మట్ల ఫారెస్ట్ పార్క్ లో ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సందర్భంగా తొలి సమయం దినపత్రిక నూతన క్యాలెండర్ ను విరామ మరియు విద్యా, ఉద్యోగ ప్రతినిధులు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాస్తవికతకే చరిత్ర ఉంటుందని, చివరి కంటా వాస్తవమే శాశ్వతం అన్నారు.

## ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పసుమర్తి లక్ష్మణరావు ఎన్నిక

**శుభాకాంక్షలు తెలిపిన క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్**



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి 3:**


ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ గౌరవ గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ పసుమర్తి లక్ష్మణరావు ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఇ ప్రెస్క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా క్లబ్అధ్యక్షులు రవీందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు లక్ష్మణరావు అధ్యక్షు లుగా ఎన్నిక కావడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు కార్యవర్గ కమిటీ హర్షం వ్యక్తం చేశారు

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా గంటా రవి కుమార్



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 3:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్ 2024 ఎన్నికల నియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ సోమవారం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా గంట రవి కుమార్ నీ నియమించడం జరిగింది..వరంగల్ జిల్లా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తూ సమస్యలను తీర్చి కార్యకర్తలకు అండగా ఉంటున్న గంట రవికుమార్ ను బిజెపి అధిష్టానం రెండోసారి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రణ ప్రతాపరెడ్డి అన్నారు.. కార్యకర్తలతో ఆయన ఘంటా రవి కుమార్ కు గజమాలవేసి తస్కరించి ఆయనకు స్వాగతం సుస్వాగతం శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట నర్సంపేట నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు మరియు బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు, యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నభూతో నభవిష్యత్ అన్నట్లుగా “విజయవంతమైన ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం

**300 కుటుంబాలు, 1500 వందల మంది ఆ బాల గోపాలం, విభిన్న కాళారూపాల కళాకారులు**

**అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కృతి ఆచారాల పరిరక్షణ, భవిష్యత్ తరాలకు అందజేయడమే ఆధార్ సొసైటీ ఆదివాసీ బుద్ధి జీవుల లక్ష్యంగా వ్యక్తం అయిన నిర్వాహకులు అభిప్రాయాలు**

**అలరించిన ఆదివాసీ కవి గాయిని మద్దెల సమ్మక్క, చిరుమళ్ళ సమ్మక్క తల్లి పాటలు**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను మైమరిపించిన కొండ్రు సుధారాని కోరియోగ్రాఫి- చిన్నారుల రేలానృత్యం**

ఖమ్మం జిల్లా కేంద్రం వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో జరిగిన ఆదివాసీల సమ్మేళనం నభూతో నభవిష్యత్ అన్నట్లుగా కోన సాగింది. ఆదివాసీ విద్యా ఉద్యోగులు,మహిళా అధికారులు,విరామ అతన్నత స్థాయి ఉద్యోగులు పోలీస్ అధికారులు రిటైర్డ్ కలెక్టర్ లు సుమారు 300మంది కుటుంబాల 15మంది ఆబాలగోపాలం, విభిన్న ఆదివాసీ సంప్రదాయ కళా రూపాలే కాకుండా కూచిపూడి భారత నాట్య కళల్లో మేము సహితం అంటూ..కళాకారిణీలు ఎవరికి వారే సాటిగా వేదికపై ప్రదర్శించారు అది వాసి సంస్కృతి, మట్టి చెట్టు పుట్ట అడవి వాగులు వంకలు జీవన పరిమళాలు తనువు అణువున పులుమకొని ఆదివాసీ సమాజాన్ని ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2 మాఘమాసం వసంత పంచమి రోజున వెదురు వణంలో కోయత్తుర్ ఆచారాల కనుగుణంగా సమ్మక్క తల్లి సారలమ్మ తల్లికి బిల్వపత్రం చెట్టుకు పార్వతీ పరమేశ్వరులకు పసుపు కుంకుమమల తో ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడంతో మొదలైన ఈ సమ్మేళనం.. సభాస్థలి దగ్గర ఆదివాసి తెగల పోరాట వీరుల ఫోటోలకు రాజ్యాంగ నిర్మాత మరియు ఆదివాసి అస్తిత్వ పోరాట వీరులకు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3:**
ఫిబ్రవరి 2 ఆదివాసి బంధువుల ఆత్మీయ లింగణాలతో ఆత్మీయ సమ్మేళణం అధ్యాంతం ఆదివాసీ ఐక్యతే లక్ష్యంగా కొనసాగింది.జాతి అస్తిత్వం పరిరక్షనే ద్యేయంగా ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లుగా స్పష్టతను వ్యక్త చేసింది. సుమారు 100 ఆదివాసీ ఇంటిపేర్లు వేదిక పై చదివడం ఆసక్తిని కనపర్చింది. భవిష్యత్తులో ఇలాంటి సమ్మేళనాల ద్వారా కోయత్తూర్ తెగ గట్టు గోత్రాలు ఇంటి ఇలవేల్పుల సంస్కృతి అంతరించిపోకుండా భావితరాలకు అందించాలి అనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అశ్వరావుపేట కోయా రంగాపురం నుండి వచ్చిన కొమ్ము నృత్యబృందం ములకలపల్లి నుండి వచ్చిన రేలా నృత్యంతో పాటు మద్దెల సమ్మక్క పాడిన సిరిమళ్ల సమ్మక్కతల్లి పాటలు. గొగ్గెల నీలిమ భారత నాట్యం చిన్నారి సోడే నిత్యశ్రీ జానపద నృత్యం చిన్నారి.... కూచిపూడి నృత్యం కూచి పూడి నృత్యం ఖమ్మం పట్టణ హాస్టల్ విద్యార్థినీల త్రింసా నృత్యం, చిన్నారుల సమ్మక్క సారక్క ల నృత్యం తో సభా ప్రాంగాణం అంతా కరతాల ద్వనులు అదివాసీల ఆనందాలు, నవ్వులతో సందడి చేసింది, రేలా నృత్యాలకు శిక్షణ ఇచ్చిన కొండ్రు సుధారాణికి వారి అమ్మాయి పెయింటింగ్ డాన్స్ కళాకారిణి కొండ్రు పూజకి సభికులు అభినందనలు తెలిపారు. ఆధార్ సొసైటీ పెద్దలు కల్తీ వీరమల్లు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, మెట్ల పాపయ్య రిటైర్డ్ సిఇ వేప బాలయ్య రిటైర్డ్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్, కురుస జేజే రాంబాబు రిటైర్డ్ డి ఎం జి, జిఏఐఎల్ పోడియం బాలరాజు ఐటి ఆఫీసర్ లు ఆదివాసి అస్తిత్వం మనుగడ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణపై విలువైన సందేశాలు ఇచ్చారు. ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర అధ్యక్షులు తెల్లం వెంకటేశ్వర్లు మహిళా శక్తి నాయకురాలు శ్రీమతి ఆర్ ఎం నరసమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్, ప్రొఫెసర్ నాగూర్ లు ఆదివాసీల ఔచిత్యం, మూలాలను గుర్తుకు చేస్తూ.. ఆదివాసీ బిడ్డల్లో కేరీర్ డెవలప్ మెంట్ పై చెప్పిన మాటలు పిల్లల్లో పాజిటివ్ దృక్పదాన్ని పెంచాయి. నిద్ర ఆహారాలను లెక్క చేయకుండా నెల శ్రమించిన కోయ పున్నెం ధర్మప్రచారక్ చుంచు రామకృష్ణ డి ఇ సతీమణి పూసం నీరజ జె ఏల్, తల్లి ఆదిలక్ష్మి పిల్లలు భావన లక్ష్మి అనన్య లకు ఆధార్ సొసైటీ పెద్దలు సన్మానం చేసారు.. ఈ కార్యక్రమం సక్సెస్ కావడానికి శ్రమించిన ఏ ఈ డబ్ల్యూ సి ఏ జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు ప్రధాన కార్యదర్శి కొడుకు సమ్మయ్య ఖజానాదార్ ఆర్ఎం చంద్రయ్య బెజరి జానకిరామ్ బట్ట శ్రీకాంత్ వజ్జా రవితేజ మహిళా శక్తి సభ్యురాలు శ్రీమతి పడిగా ఐమావతి పొడుగు పార్వతి అనితి భవాని దొడ్డ అరుణ పూనమ్ విజయ పడిగ మమత మరియు ఇతర సభ్యులకు సన్మానం చేయడంతో పాటు. ఖమ్మం పట్టణ పెద్దలు మెట్ల పాపయ్య మూతి భాస్కరరావు కుర్సం సీతారాములు పెనుక స్వామి ఆర్ఎం నరసమ్మ సన్మానం చేసారు





## క్యాలెండర్ గొప్పతనం ఎన్నటికీ తగ్గదు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొలి సమయం కొడకండ్ల ఫిబ్రవరి 3**
పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు కొడకండ్ల మండలంలో పాకెట్ క్యాలెండర్ ను రూపొందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ జోబు క్యాలెండర్ను ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఇట్టి క్యాలెండర్ ను పాలకుర్తి శాసన సభ్యురాలు చేతుల మీదుగా ప్రదర్శించారు అనంతరం ఆమె మాట్లాడుతూ 1582 సంవత్సర కాలం నుండి గ్రె గోరియన్ క్యాలెండర్ ప్రచారంలో ఉందని అన్నారు నాటి ఆధునిక అవసరాల కోసం డూప్లికేషన్ రూపంలో క్యాలెండర్ ఎంతగానో ఉపయోగపడింది అన్నారు సంస్కృతిలో కలయికకు వివిధ దేశాల సమయపాలన తెలుసుకునేందుకు క్యాలెండర్ ఒక సాధారణ వ్యవస్థ లాగా పని చేసింది ఈ సందర్భంగా నా పట్ల అభిమానులు అభిమానులు చూపించిన ఆధారాభిమానులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నాగరాజు బిక్షపతి సునీల్ రెడ్డి యాకుబ్ ముఖ్య నాయకులు మధుసూదన్ యాకయ్య వీర్య క్రాంతి కుమార్ జంపాల శ్రీను అభిమానులు పాల్గొన్నారు.

## రజక కాలనీ కమిటీ పేరిట భూ మాఫియా

**ఇండ్లు కట్టుకోని లబ్ధిదారులకు బెదిరింపులు**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సుంకరి అజిత్**

**కొత్తగూడెం ఫిబ్రవరి 03 (తొలిసమయం ప్రతినిధి)**
1985వ సంవత్సరములో కొత్తగూడెం మండల పరిధలోని నిరుపేదలైన రజక కులస్తులకు ప్రభుత్వం ప్రస్తుత చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి సర్వే నెం. 137/1 నందు ఇండ్ల స్థలాలు కేటాయించగ లబ్దిదారులు తమ ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్మాణాలు చేపట్టలేకపోయారని, కొంతమంది ఆ స్థలాలను ఆక్రమిస్తే, లబ్దిదారులు గౌరవ



హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని ఆ కేసు ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్ లో ఉండగా, కొంతమంది లబ్ధిదారులు కనతాల వసంతరావు, చిటికన భాస్కరరావు, పోగుల లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి సత్తెమ్మ, సత్తెనపల్లి సర్వేష్, మారెల్లి రవి, సుజాత, మోడపెల్లి మల్లయ్య, శ్రీకాంత్ కమిటీ పేరిట అక్కడ నిర్మాణాలు చేపట్టని లబ్దిదారులను బెదిరిస్తూ వారికి కేటాయించిన స్థలాలను స్థానికేతరులకు ఒక్కో ప్లాటు సుమారు 4 లక్షల లకు విక్రయిస్తు న్నారని, ఇది అన్యాయమని అంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోమంటు బెదిరిస్తు, తమకు రాజకీయ అండదండులు ఉన్నాయంటూ బెదిరిస్తున్నారని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సుంకరి అజిత్ కలెక్టర్ ను కలిశారు. ఈ విషయాన్ని పరిశీలించి నిరుపేదలకు కేటాయించిన స్థాలాలను స్థానిక నిరుపేద రజకులకే చెందేలాగ చూసి, నిరుపేదలను బెదిరిస్తూ వారికి కేటా యించిన స్థలాలను ఇతరులకు విక్రయిస్తున్న కనతాల వసంతరావు, చిటికన భాస్కరరావు, పోగుల లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి సత్తెమ్మ, సత్తెనపల్లి సర్వేష్, మారెల్లి రవి, సుజాత, మోడపెల్లి మల్లయ్య, శ్రీకాంత్ అను వారిపై తగిన చర్యలు తీసుకొని నేరుపేద రజకులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ




**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 3**
తొర్రూరు పట్టణం పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అట్టహాసంగా ఏర్పాటు చేసినారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు పార్టీ కార్యకర్తలు మహిళా మణులు మార్కెట్ చైర్మన్ మరియు మాజీ కౌన్సిలర్ తూనం రోజా నాయకులు తోనం శ్రవణ్ పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత ప్రేమతో జరిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు పేదలకు సహాయం చేయడం పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం వంటి పనులు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు ఈ అభిమానం ఆధారమే నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని ప్రజల అభివృద్ధి కోసం పరిత కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తొర్రూరు రాయపర్తి కొడకండ్ల దేవరుప్పల పాలకుర్తి మండలాలలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినపాలకుర్తి శాసన సభ్యురాలు

## యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన అధ్యక్షుడు బట్టు నాయక్




**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 3**
దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ తొర్రూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ ఈ రోజు తొర్రూరులో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మావిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొని దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి తోరూర్ డైరెక్ట్ కోమ్మువాసు, జిల్లా నాయకులు కొమ్మినేని సతీష్, మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, లక్ష్మీపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కోడి స్వామి, కోడి ఉప్పలయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ కులగణన రిపోర్ట్ బోగస్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కేటాయించాలి..!!**

**చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి**

**అచ్చునూరి కిషన్ ముదిరాజ్**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు**

**తొలి సమయం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03:**





నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన రిపోర్ట్ అంత బోగస్ అని తెలియజేస్తూ.. కులగణన సర్వే 50 శాతం కూడా పూర్తి కాలేదని, కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేసి రాహుల్ గాంధీ ఆశయం కులగణన'ను తెలంగాణ లో రాష్ట్రంలో అమలు చేసి ప్రజల ఆదారాభిమానాలు పొందాలని చేస్తున్న కృషిని, రాష్ట్రంలో ఉన్న అగ్ర కులాలు, బీసీ'ల లెక్కలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అత్యధికంగా ఓటర్లు కల్గిన ఎస్సీ, ఎస్టీ, బీసీ'లేనని రాష్ట్ర ప్రభుత్వం గుర్తెరిగి, బీసీ'లు ఆగ్రహావేశాలకు, ఆందోళనలకు గురికాక ముందే బీసీ'ల లెక్కలను స్పష్టంగా తెలంగాణ సమాజానికి తెలియపరచి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్'ను తక్షణమే అమలు చేసి.“రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కేటాయించి, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీ కులాలు కర్రు కాల్చి వాత పేడుతారని, రాష్ట్ర ప్రభుత్వాన్ని “ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ హెచ్చరిస్తుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ అన్నారు.

## బిఆర్ఎస్కార్యకర్తకు ఆర్థిక సహాయం

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 3**
రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో డీలర్ చెడపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్అందజేసింది. బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పంపిణీ చేశారని ఫౌండషన్ తెలియజేసింది.రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్ల పెళ్లి సంతోష్ మండల పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం స్లాట్ ల కోసం మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజులి**

**తొలి సమయం మహబూబాబాద్, ఫిబ్రవరి.3**
జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ ఆదేశానుసారం జిల్లా లో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపు ల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ లను ఇచ్చుటకు గాను ఫిబ్రవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను రేపు అనగా 04.2.2025 నాడు మద్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును. కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదర%శీ% క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 3**
మహబూబాబాద్ మండల కేంద్రంలోని ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సోమవారం ఆలయ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు మరియు బంధుమిత్రులు ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగిందని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు... ఆయనతోపాటు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక దంపతులు, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మార్కెట్ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు వార్డ్ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోరణ భూమి పూజకు హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 3**
నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం యొక్క తోరణ భూమి పూజ చేసి ఆలయంలో పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయనతోపాటు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రవీందర్రావు, కానాపురం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్‌లోగుట్టు ఎవరికెరుక

**- గిరిజన సంఘ నాయకులు - ఎస్సీ, ఎస్టీ లపై వివక్ష చూపుతున్న కమిటీని రద్దు చేయండి**



**కొత్తగూడెం ఫిబ్రవరి 03 (తొలిసమయం ప్రతినిధి)**
కొత్తగూడెం క్లబ్ లో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా గిరిజన సంఘ నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ శాతం నివసిస్తున్నది ఏజెన్సీ ప్రాంత అమాయక గిరిజనులేనని, జిల్లా కేంద్రంలో ఉన్న కొత్తగూడెం క్లబ్ సింగరేణి, ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థానిక ప్రజల యొక్క ప్రయోజనాల కోసం స్పోర్ట్స్ క్లబ్ మరియు క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాలక్రమంలో కొత్తగూడెం క్లబ్ ను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు బైలాలో పొందపరచినటువంటి నియమ నిబంధనలు గాలికి వదిలేసి ఏకపక్ష నిర్ణయాలతో వ్యక్తిగత సొంత ప్రయోజనాల కోసం క్లబ్ ని ఫంక్షన్ హాల్ ఇతరత్రా మార్పులు చేసి పేదలు, సామాన్యులకు అందని విధంగా సుమారు లక్షల నుంచి 2 లక్షల వరకు కిరాయిలు పెంచి సింగరేణి మరియు ప్రభుత్వం యొక్క ఉద్దేశాలను నీరు కారుస్తున్నారన్నారు. కొత్త వారికి ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు సభ్యత్వం ఇవ్వకుండా మెంబర్షిప్ ఇవ్వకుండా జాప్యం చేస్తూ మెజార్టీ ఎస్సీ ఎస్టీ బీసీల విషయంలో నిర్లక్ష్యంగా వివరిస్తున్నా బైలా లో ఉన్నటువంటి నియమ నిబంధనలను ఉల్లంఘించిన సదురు వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా క్లబ్ కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీలో ఎస్సీ ఎస్టీలకు స్థానం లేనట్టు సమాచారం ఉన్నందున అట్టి కమిటీని వెంటనే రద్దుపరిచి కొత్తగూడెం క్లబ్ మెయింటెన్స్ ను పూర్తిగా ప్రభుత్వం లేదా సింగరేణి యాజమాన్యం బాధ్యతగా తీసుకొని సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కిరాయిలను తగ్గించి పేద, బడుగు, బలహీన, సామాన్య వర్గాలు కూడా కార్యక్రమాలు నిర్వహించుకునే వీలుండేలా విధంగా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అందులో ఈ కొత్తగూడెంలో స్థిరా నివాసం నివసిస్తున్నటువంటి సామాన్య ప్రజలకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మరియు మిగిలిన అన్ని కులాలు, సామాజిక వర్గాలలో ఉన్నటువంటి వ్యక్తులను సభ్యులుగా చేర్చుకొని ఇట్టి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోతు శివ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్, జాతీయ గోర్ బంజారా సమితి జిల్లా అధ్యక్షుడు బానోతు దుర్గాప్రసాద్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ఇన్చార్జ్ బట్టు అరుణ్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల లచ్చు నాయక్, జిల్లా నాయకులు బాలు నాయక్ భూక్య దేవ్ సింగ్ నాయక్, ధారావత్ రామ్నాథ్ నాయక్, రాంబాబు నాయక్, శ్రీనివాస్ నాయక్, ప్రతాప్ నాయక్, పెద్ద ఎత్తున గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నిలువెల్ల కన్నులతో సీతక్కకై ...

## ఎదురు చూసిన ఆదివాసి ఆత్మీయ సమ్మేళనం

**నిరాశ మిగిల్చిన మంత్రి సీతక్క**

**ఆదివాసీ ఐక్యతను చాటే కార్యక్రమాల్లో ఆనలుగురు దుమ్మాపై విమర్శల వెల్లువ**

**తర్వాతి తరాలమనుగడ కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతను ఇస్తున్నారనే అపవాదు మూట కట్టుకుంటున్న ఆదివాసీ ప్రజా ప్రతినిధులు**




**తొలి సమయం ప్రధాన ప్రతినిధి భద్రాద్రి కొత్త గూడెం ఫిబ్రవరి 3:**
ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు లో జరిగిన ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులు ఆదివాసి అత్యున్నత స్థాయి రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు బుద్ధి జీవులు, విద్యావంతులు సుమారు 300 కుటుంబాలు 1500 మంది తో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ భవిష్యత్ తరాల భవిష్యత్తు ప్రణాళికతో సాగిన ఆదివాసి సంస్కృతిక సమ్మేళనానికి ఆదివాసి అదిబిడ్డ మంత్రి సీతక్క హాజరుకాక పోవడం సభ అద్యంతం ఆమె తో పాటు ఇంకో ముగ్గురు ఎమ్మెల్యే ల పై విమర్శలు వెల్లువె త్తాయి.మంత్రి గా అనేక బాధ్యతలు, క్యాబినెట్ సమావేశం కారణంగా హాజరు కాలేక పోయాను అని మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చినమాట నిజమే... కాని ఆ ముగ్గురి కథ ఏమిటి అని ఆదివాసీ శ్రేణులు, విద్యా ఉద్యోగ మహిళా శక్తి శ్రేణులు కవులు, కళాకారులు నిప్పులు చేరుగుతూ దుమ్మెత్తి పోశారు.సుమారు ఐదు రాష్ట్రాలలో 9 తెగల ఆదివాసీల సాంస్కృతి పరిరక్షణలో భాగంగా 6సంవత్సరాలనుండి సమ్మక్క సారక్క తల్లుల పుట్టు గద్దె చిరుమళ్ల లో రెండవ అతిపెద్ద జాతర కోసం చందా వంశీయులు తొలి అడుగులు వేశారు. పిడికెడు ఆదివాశీల తో ప్రారంభం అయిన ఈ జాతర గత 2023 లో 5రాష్ట్రాల నుండి 50వేల మందితో భిన్న ఆదివాసీలు, 125 వందల ఇలవేల్పుల తో చిరుమళ్ల రెండవ సమ్మక్క సారక్క అతిపెద్ద జాతరగా ఆవిష్కరణ చేసారు ఇది మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్ళారు, ఖమ్మం ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికారు. ఆమె తో పాటు ఆ ముగ్గురు ఆదివాసీ ఎమ్మెల్యేలతో పాటుగా మంత్రి పొంగులేటి కి ప్రత్యేక ఆహ్వాన పత్రిక ఇచ్చారు, స్థానిక ఖమ్మం జిల్లా మంత్రి దుమ్మా పై బలమైన విమర్శలు ఉన్నాయి. కాని ఆ నలుగురు ఆదివాసీల డుమ్మా పై ప్రత్యేక చర్చలకు పునాదులు పడ్డాయి...

**పొంగులేటి అంటే సరే...**
ఆ ముగ్గురు ఆదివాసీ ఎమ్మెల్యేలు స్వయాన సొంత సామాజిక వర్గలోని ప్రజల మనోభావాల పై ఇంత శంకుచితత్వం, కురుస స్వభావము భవ్యం కాదు అనే బలమైన అభిప్రాయాలు ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం లో సర్వత్రా వ్యక్తం అయ్యాయి. ఇటీవల చర్ల నియోజకవర్గం తెల్లం పరివార్ సంబంధించి 5రాష్టాల కుటుంబాలు సమ్మేళణాన్ని నిర్వహించారు. సుమారు 2వేల మంది ఆదివాసీలు హాజరు అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు చుట్టపు చూపుగా ఓ 5నిమిశాలు అంటి ముట్టనట్లుగా కలరింగ్ ఇచ్చి అదృశ్యం కావడం హాట్ టాపిక్ గా మారింది..పుట్టిన మూలాలు మరిచిన వీళ్ళు నేల విడిచి రాజకీయ సాము చేస్తున్నారని, ఆదివాసీ సామాజిక వర్గాల్లో బలమైన విమర్శల తావిస్తోంది...చిరుమళ్ళ
సమ్మక్క సారక్క తల్లులు పుట్టు గద్దెల జాతర తో ప్రారంభం అయిన అదివాసీ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమం.. అది తెల్లం పరివార్ 5రాష్ట్రాల కుటుంబలను దేవరాజు పెల్లి లో కలిపింది, అది ఖమ్మం లో ఆదివాసీల సాంస్కృతిక సమ్మేళనంలో సుమారు 300కుటుంబాలు 100మంది ఆదివాసీ కుటుంబాల ఇంటిపేర్లు 15వందల మంది ఆదివాసీలతో ఆదివాసి సాంస్కృతిక సమ్మేళనం విజయవంతం చేసే వరకు సాగింది. ఈ పరిణామం గుణాత్మక మార్పు చెంది ఆదివాసీ 9 తెగలకు చెందిన జనం ఫిబ్రవరి 11నుండి 15వరకు చిరుమళ్ళ తల్లుల పుట్టుగద్దె మహా జాతర పుట్ట పగిలి చీమెలు వచ్చిన తీరుగా వస్తారు అనే బలమైన అంచనాలు ఉన్నాయి..ఇకనైనా జాతి మనోభావాలను గౌరవించి ఆ 4గురు బాధ్యతగా చొరువ తీసుకోకుంటే కాలమే. సమ్మక్క దీవెనల రూపం లో కాలమే సమాధానం చెబుతుందనే ఆరోపణలు వినపడుతున్నాయి




TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA
RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS